క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ నగదు చెక్కులు అందజేత



నగదు చెక్కు అందజేస్తున్న ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు

రేపల్లె రూరల్: పట్టణంలోని తన వ్యక్తిగత కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు శనివారం రూ.10లక్షల విలువ చేసే సీఎం సహాయ నిధి చెక్కులను ఇరువురికి పంపిణీ చేశారు. గతంలో బేతపూడి పంచాయతీలో గడప గడపకు పర్యటించిన నేపథ్యంలో ఆ గ్రామానికి చెందిన సునీత తన కుమారుడు రంజిత్ విద్యుత్‌షాక్‌తో రెండు చేతులు కోల్పోయాడని ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని కోరినట్లు ఎంపీ తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. అదేవిధంగా నిజాంపట్నంకు చెందిన కొక్కిలిగడ్డ పరమేశ్వరరావు, సైకం వీర్లంకయ్యకు ఉపాధి చేకూర్చే పడవలు 2018లో అగ్నికి ఆహుతయ్యాయన్నారు. రంజిత్‌కు రూ.5లక్షలు, పరమేశ్వరరావు, వీర్లంకయ్యకు రూ.5లక్షల చెక్కులు అందజేశారు.

ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

రేపల్లె రూరల్: భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు కోసం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దారు మల్లికార్జునరావు కోరారు. మండలంలో జరుగుతున్న ఓటర్ల సర్వే కార్యక్రమాన్ని శనివారం ఆయన నల్లూరు, చాట్రగడ్డ, కామరాజుగడ్డ, బోడాయపాలెం, పిరాట్లంక, చెన్నుపల్లివారిపాలెం, విశ్వేశ్వరం, సింగుపాలెం గ్రామాలలో పర్యటించి, పరిశీలించారు. బీఎల్వోలు ఓటు హక్కు విలువ తెలియజేసి వారు దరఖాస్తు చేసుకునేలా చైతన్యపరచాలన్నారు. ఓటరు జాబితాలలో పొరపాట్లు సరిచేసుకునేందుకు ఈ నెల 21 వరకు అవకాశం ఉందన్నారు.

వెల్లటూరులో ముగిసిన హోమాలు

వెల్లటూరు(భట్టిప్రోలు): వెల్లటూరు వూట కాల్వ వద్ద కొలువైన భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవాలయం (దేవుడమ్మ గుడి)లో నిర్వహిస్తున్న హోమాలు శనివారంతో ముగిశాయి. విజయవాడకు చెందిన మణికంఠశర్మ ఆధ్వర్యంలో రుద్రహోమం జరిగింది. శాంతి కల్యాణం నిర్వహించారు. దేవస్థాన మేనేజింగ్ ట్రస్టీ పమిడిముక్కల నాగేశ్వరావు, భక్త సమాజం కార్యక్రమాలను పర్యవేక్షించింది. కార్యక్రమాలలో పమిడిముక్కల మోహన శ్రీనివాసరావు, గోగినేని నాగేశ్వరరావు, పమిడిముక్కల వెంకటేశ్వరరావు, గోగినేని వెంకటేశ్వరరావు, గోగినేని శేషుబాబు, రవి కృష్ణ, సుబ్బారావు, వెనిగళ్ల పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

చక్కగా చదువుకుని ప్రయోజకులు కావాలి



బాపట్ల: విద్యార్థులు చక్కగా చదువుకుని ప్రయోజకులు కావాలని గ్రీన్ పీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు పిన్నిబోయిన రత్నం పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిన్నిబోయిన రత్నం మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకునేందుకు దాతలు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ పీస్ సభ్యులు లక్ష్మీనారాయణ, టి.డానియేల్, అంకమ్మరావు, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

ఏఎంసీ మాజీ చైర్మన్‌కు మంత్రి పరామర్శ

వేమూరు: కారు చెట్టును ఢీ కొట్టిన ప్రమాదంలో వేమూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలకు స్వల్ప గాయాలు అయ్యాయి. దీంతో మంత్రి మేరుగ నాగార్జున శనివారం ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చందోలు డేవిడ్ విజయకుమార్, మేరుక కిరణ నాగ్, చందన్ నాగ్, ఎంపీపీ యల్లమాటి మోహన్, దాది సుబ్బారావు, ఉప్ప శ్రీనివాసరావు ఉన్నారు.

వ్యవస్థాపక ధర్మకర్తల నియామకం

బాపట్ల: పట్టణంలోని భీమావారిపాలెంలో ఉన్న శ్రీ కంబాల రంగయ్య ధర్మసత్రం వ్యవస్థాపక ధర్మకర్తల నియామకాన్ని దేవదాయశాఖ పరిశీలకులు పి.శైలేంద్రకుమార్ చేపట్టారు. ధర్మకర్తలతో శనివారం ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా పి.శైలేంద్రకుమార్ మాట్లాడుతూ ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఆదేశాలు మేరకు లేళ్ళ వెంకటస్వామి, సత్యనారాయణ, నాగేశ్వరరావులతో ప్రమాణ స్వీకారం చేయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్రం కార్యనిర్వహణాధికారి సిరిశెట్టి శ్రీనివాసరావు, పరిశీలకులు వి.శ్యామల, భీమా రామకోటేశ్వరరావు, లేళ్ల నరేంద్ర, ఎన్. రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రశాంతంగా వార్డు సభ్యుల ఉప ఎన్నికలు

కొల్లూరు: పంచాయతీ వార్డు ఉప ఎన్నికలు శనివారం మండలంలో ప్రశాంతంగా ముగిచాయి. దోనేపూడి 5వ వార్డు, చిలుమూరు 4వ వార్డుకు ఎన్నికలు జరిగాయి. దోనేపూడి-5వ వార్డులో 285 ఓటర్లు ఉండగా.. 221 మంది ఓటు హక్కు వినియోగించుకోగా ఒకటి చెల్లని ఓటుగా గుర్తించారు. 77.54 శాతం పోలింగ్ నమోదయ్యింది. టీడీపీ బలపర్చిన కొల్లూరు శ్రీనివాసరావుకు 142 ఓట్లు పోలవ్వగా, అతనిపై పోటీ చేసిన వెనిగళ్ల శ్రీనివాసరావుకు 78 ఓట్లు వచ్చాయి. కొల్లూరు శ్రీనివాసరావు 64 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్. ఏసయ్య ప్రకిటించి గెలుపు పత్రాన్ని అందజేశారు. చిలుమూరు-4వ వార్డులో మొత్తం 174 ఓటర్లు ఉండగా.. 141 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 81 శాతం పోలింగ్ నమోదయ్యింది. టీడీపీ బలపర్చిన నింద్రా శివయ్యకు 87 ఓట్లు లభించగా, అతనిపై పోటీచేసిన కాసాని శివకుమారికి 54 ఓట్లు రావడంతో శివయ్య 33 ఓట్లతో గెలుపొందినట్లు ప్రకటించిన రిటర్నింగ్ అధికారి సేవానాయక్ గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. వేమూరు సీఐ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో కొల్లూరు, భట్టిప్రోలు ఎస్ఐలు జి.రాజ్యలక్ష్మి, ఎ.చంద్రశేఖర్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. కొల్లూరు ఎంపీడీఓ ఐ. సత్యనారాయణరావు, తహసీల్దార్ ఎ. శ్రీనివాసరావు ఎన్నికల సరళిని పరిశీలించారు.

వరహాపురంలో విజయకేతనం

వరహాపురం(వేమూరు): వరహాపురం గ్రామ పంచాయతీ 10వ వార్డు ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థి పిల్లి సుభాషణి 25 ఓట్లు మెజార్టీతో విజయం సాధించింది. సుభాషిణికి 72 ఓట్లు వచ్చాయి. తెలుగు దేశం పార్టీ బలపర్చిన అభ్యర్థి వటికూటి కృష్ణ కుమారికి 47 ఓట్లు వచ్చాయి. పిల్లి సుభాషిణికి 25 ఓట్లు మెజారీటి సాధించడం జరిగిందని ఎన్నికల అధికారి రోజ్ లాండ్ తెలిపారు.

సర్పంచ్ అభ్యర్థిగా అమ్మిశెట్టి శ్రీరామమూర్తి..

మున్నంగి వారి పాలెం(వేమూరు): చుండూరు మండలం మున్నంగిపాలెం గ్రామ సర్పంచ్ ఉప ఎన్నికల్లో జనసేన బలపర్చిన అభ్యర్థి అమ్మిశెట్టి శ్రీరామ మూర్తి 63 ఓట్లతో గెలుపొందారు. 2021 పంచాయతీ ఎన్నికల్లో మున్నంగి గ్రామ సర్పంచ్‌గా వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థి తిపురెడ్డి శ్రీనివాసరెడ్డి విజయం సాధించారు. అనారోగ్యం వల్ల ఆయన మృతి చెందాడు. పంచాయతీ 1,584 ఓట్లు ఉన్నాయి. వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థి తిపురెడ్డి మలేశ్వరరెడ్డి, శ్రీరామ మూర్తి మధ్య పోటీ నెలకొంది. ఈ ఎన్నికల్లో 1321 పోలయ్యాయి. శ్రీరామమూర్తికి 679 ఓట్లు వచ్చాయి. తిపు రెడ్డి నాగ మల్లేశ్వరరెడ్డికి 616 ఓట్లు వచ్చాయి.



దోనేపూడిలో ఓట్ల లెక్కింపు చేపడుతున్న అధికారులు

మూడు వార్డులూ ఏకగ్రీవం

చెరుకుపల్లి: మండలంలో ఖాళీ అయిన మూడు వార్డు అభ్యర్థులుగా వైఎస్సార్ సీపీ సానుభూతి పరులు ఏకగ్రీవం కావటంతో ఎన్నికైన వారికి రిటర్నింగ్ అధికారులు పులి లాజర్ షేక్ ఫిరోజ్ నియామక పత్రాలను అందించారు. శనివారం తుమ్మలపాలెంలో 6వ వార్డుకు ఎన్నికైన పిట్టు రెడ్డితో ఆర్వో పులి లాజర్, రాంబొట్ల పాలెంలో 1వ వార్డు సభ్యుడు పేరుబోయిన బలరామిరెడ్డి, 10వ వార్డు సభ్యురాలు పిట్టు కుమారితో ఆర్వో షేక్ ఫిరోజ్ ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు చీరాల ప్రసాద్ రెడ్డి, తుమ్మలపాలెం సర్పంచ్ చీరాల చెంచుదేవి పాల్గొన్నారు.

బుద్ధాం 6వ వార్డులో..

కర్లపాలెం: బుద్ధాం గ్రామ పంచాయతీ 6వ వార్డు ఉప ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. నర్రా వెంకటేశ్వర్లు 28 ఓట్లతో విజయం సాధించాడు. టీడీపీ బలపరిచిన నర్రా వెంకటేశ్వర్లు కుక్కర్ గుర్తుకు 82 ఓట్లు రాగా అతని ప్రత్యర్థి మద్దిబోయిన శ్రీనివాసరావు గౌను గుర్తుకు 54 ఓట్లు వచ్చాయి. 6వ వార్డులో మొత్తం 146 ఓట్లు ఉండగా 137 ఓట్లు పోలయ్యాయని వీటిలో ఒక ఓటు చెల్లలేదని ఎన్నికల అధికారులు తెలిపారు. నర్రా వెంకటేశ్వర్లుకు ఎన్నికల అధికారి ఎస్కే ఫైజుద్దీన్ ధృవీకరణపత్రం అందజేశారు.



రాంబొట్లపాలెం వార్డు సభ్యురాలు కుమారితో ప్రమాణ స్వీకారం

బేతపూడి 7వార్డులో.. సుజ్ఞానం గెలుపు

రేపల్లె: బేతపూడి పంచాయతీ 7వ వార్డు ఉప ఎన్నిక స్థానిక ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో శనివారం ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, ఎంపీడీవో శివపార్వతి మాట్లాడుతూ వార్డులో మొత్తం 257 ఓట్లు ఉండగా 206 ఓట్లు పోలై 80.15శాతం నమోదయ్యిందన్నారు. వీటిలో 120 ఓట్లు అమృతలూరి సుజ్ఞానంకు, దోవారి నాగకుమారికి 85 ఓట్లు దక్కాయని చెప్పారు. చెల్లని ఓటు ఒకటి నమోదైనట్లు తెలిపారు. 35 ఓట్ల మెజార్టీతో సుజ్ఞానం గెలుపొందినట్లు తెలిపారు. అనంతరం విజేత సుజ్ఞానంకు డిక్లరేషన్ ఫారంను అందజేశారు.



షేక్ నురుద్దీన్‌కి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి కరిముల్లా

చినమట్లపూడి 3వ వార్డు వైఎస్సార్ సీపీదే..

నగరం: చినమట్టపూడి గ్రామ పంచాయతీ 3వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికలలో వైఎస్సార్ సీపీ బలపర్చిన షేక్ నురుద్దీన్ 62 ఓట్లతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి షేక్ కరిముల్లా తెలిపారు. వార్డులో 290 ఓట్లు ఉండగా 266 ఓట్లు పోలయ్యాయి. షేక్ నురుద్దీన్‌కి 162 ఓట్లు రాగా టీడీపీ బలపర్చిన అభ్యర్థి షేక్ బాజీకి 100 ఓట్లువచ్చాయి. దీంతో వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థి షేక్ నురుద్దీన్ 62 ఓట్ల మోజారిటీతో గెలుపొందాడు. అనంతరం నురుద్దీన్‌కి ఎన్నికల అధికారి షేక్ కరిముల్లా ధ్రువీకరణ పత్రం అందజేశారు. వార్డు మెంబర్‌గా గెలుపొందిన నురుద్దీన్‌ను ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు అభినందించారు.

మూల్పూరులో శాంతి కుమారి గెలుపు

మూల్పూరు(వేమూరు): అమర్తలూరు మండలం మూల్పూరు గ్రామ పంచాయతీ 4 వార్డు ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థి మున్నంగి శాంతి కుమారి 21 ఓట్లు మెజార్టీతో గెలుపొందినట్లు ఎంపీడీవో షేక్ మహ్మద్ సుభాని తెలిపారు. ఈ ఎన్నికల్లో మున్నంగి శాంతి కుమారికి 94 ఓట్లు వచ్చాయి, తెలుగుదేశం బలపర్చిన అభ్యర్థికి మూల్పూరు ఉషారాణికి 73 ఓట్లు వచ్చాయి. 4 వార్డులో తెలుగు దేశం పార్టీ బలపర్చిన అభ్యర్థి మెరకనపల్లి పద్మ 7 ఓట్లు మెజారిటీతో విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థి పుల్లివర్తి బుజ్జికి 108 ఓట్లు వచ్చాయి. మెరకనపల్లి పద్మకు 115 ఓట్లు సాధించడం జరిగిందని ఆయన తెలిపారు.

వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థి సుబ్బులు విజయం



బాపట్ల అర్బన్: జిల్లెళ్లమూడి పంచాయతీ 6వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి అయిన రోషన్‌బీ పై 10 ఓట్ల మెజార్టీతో మినిగల సుబ్బులు గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రసాదరావు ప్రకటించారు. స్థానిక జిల్లెల్లముడి మాతృశ్రీ ఓరియంటల్ కళాశాలలో నిర్వహించిన ఉప ఎన్నికల్లో మొత్తం 97 ఓట్లు పోలయ్యాయి. వాటిలో మూడు ఓట్లు చెల్లలేదు. 94 ఓట్లలో రోషన్ బీకి 42 ఓట్లు మినిగల సుబ్బులుకి 52 ఓట్లు వచ్చాయి. తనను గెలిపించిన వార్డు ఓటర్లకు, మహిళలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మినిగల సుబ్బులుకు బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతికి, మండల పార్టీ అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఓటరు సర్వే పరిశీలన



సర్వేను పరిశీలిస్తున్న బాపట్ల ఆర్డీఓ గంధం రవీందర్

పిట్టలవానిపాలెం : బాపట్ల ఆర్డీఓ గంధం రవీందర్ పిట్టలవానిపాలెం గ్రామంలో జరుగుతున్న ఓటర్ల సర్వేను శనివారం పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు తెలుసుకోవాలని బీఎల్వోలకు సూచించారు. డోరు నంబర్ల వారీగా ఓటర్ల వివరాలు ఉండాలన్నారు. అదేవిదంగా ఒకే డోర్ నంబర్‌లో 10 ఓట్లు ఉన్నవారి వివరాలు నమోదు చేయడంతో పాటు వాస్తవాలను పరిశీలించాలని తెలిపారు. తహసీల్దారు డి.కవిత, ఇన్‌చార్జ్ ఆర్ఐ అమానుల్లాఖాన్, వీఆర్వోలు సిరాజుద్దీన్, నాగజ్యోతి, భూసిమ్మ, వెంకటసుబ్బారావు, నాగాంజనేయులు, రమేష్ ఉన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం



తెనాలిఅర్బన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ది తెనాలి ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివాజీచౌక్‌లోని కృష్ణ స్టూడియోలో శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన కేక్‌ను అధ్యక్షుడు వీరపాటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూరగటి రవిశంకర్‌లు కట్ చేశారు. అనంతరం సీనియర్ ఫొటోగ్రాఫర్ చుక్కా శ్రీనివాస్‌బాబు, శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానించారు. నాయకులు సీహెచ్.రఘుకుమార్, ఎం.ప్రభాకర్, కె.కృష్ణ, అనిల్‌కుమార్, చిరంజీవి, బాబీ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నాం..



మోదుకూరు గ్రామంలో కరపత్రం అందజేస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున
- మోదుకూరులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

మోదుకూరు(వేమూరు): ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. చుండూరు మండలంలోని మోదుకూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం ఆయన నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరును తెలుసుకున్నారు. గ్రామ సచివాలయం -2 భవనాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు డ్రెయినేజీ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడారు. డ్రెయినేజీ సమస్యను గ్రామ పంచాయతీ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. గ్రామ సచివాలయ నిధులతో రోడ్లు, డ్రెయినేజీ సమస్యను పరిష్కారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి శాలీ, వైస్ ఎంపీపీ అళ్ల వెంకట రమణారెడ్డి, అన్నపరెడ్డి వీరారెడ్డి, ఎంపీటీసీ కొల్లి బాల సరస్వతి, సొసైటీ అధ్యక్షుడు గోగిరెడ్డి శేషరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అన్నపరెడ్డి రఘురామిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాదె శివరామ కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

చుండూరు మండలంలోని మోదుకూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆదివారం జరుగనుందని రఘురామిరెడ్డి తెలిపారు.

కల్యాణ మండపం నిర్మాణ పనులు ప్రారంభం



పిట్టలవానిపాలెం: చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లింగోద్భవస్వామి దేవాలయం తూర్పు భాగంలోని ఖాళీ స్థలంలో కల్యాణ మండపం నిర్మాణ పనులు ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవదాయశాఖకు చెందిన సీజీఎఫ్ నిధులు రూ.54 లక్షలతో 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కల్యాణ మండపం నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి కృషి ఫలితంగా నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఏఈ చక్రధర్ ఆదేశాల మేరకు పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కాంట్రాక్టర్ దాసరి కృష్ణ, దేవస్థానం అర్చకులు దండిబొట్ల వెంకట సుబ్బయ్య, శ్రీనివాస శాస్త్రి, దేవస్థానం సిబ్బంది శ్రీనివాసరావు, మహేష్,విష్ణు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌తో జీవితం అంధకారం

న్యాయమూర్తి శ్రీసీత

తెనాలిరూరల్: విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, తోటి విద్యార్థులతో స్నేహ భావంతో మెలగాలని రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె. శ్రీసీత అన్నారు. తెనాలి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. మాలతి ఆదేశాల మేరకు దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామంలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ర్యాగింగ్ భూతం పడగలు విప్పి విద్యార్థులను బలి తీసుకుంటోందని ,అభం శుభం తెలియని విద్యార్థులు అర్ధాంతరంగా తనువుచాలిస్తూ తల్లిదండ్రులకు కడుపుకోత మిగుల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ర్యాగింగ్ చేసిన వారు సైతం జైలు బాట పట్టి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, సరదా పరిచయాలు శ్రుతి మించి ప్రాణాల మీదకు వస్తున్నాయన్నారు. సమిసిపోయింది అనుకున్న సమస్య మళ్లీ జడలువిప్పి నాట్యం చేస్తోందని ఈ నేపథ్యంలో ర్యాగింగ్‌కి పాల్పడితే శిక్షలు ఎంత కఠినంగా ఉంటాయో తెలుసుకోవాలని చెప్పారు. బాధితులు ఫిర్యాదు చేయడానికి వీలుగా ఫిర్యాదు పెట్టె, ఫోన్ నంబరు, ఈమెయిల్ అడ్రస్ వంటివి అందుబాటులో ఉంచాలని , ర్యా గింగ్‌కు పాల్పడితే శిక్షకు గురవుతారనే బోర్డులను కళాశాల ఆవరణలో ప్రదర్శించాలని ,స్థానిక పోలీ సు అధికారుల మొబైల్ నంబర్లను ప్రదర్శించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. ర్యాగింగ్ బారినపడిన విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, ఆందో ళనలను తగ్గించేందుకు సైకియాట్రీ సేవలు కల్పించాలని సూచన చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మందలపు వేణుగోపాల్‌రావు, సీనియర్ న్యా యవాది యస్ వి మహేశ్వరరావు, జీజీహెచ్ మానసిక వైద్యురాలు మంజరి ప్రిన్సిపల్ లక్ష్మీ నారాయణ, దుగ్గిరాల ఎస్ఐ శ్రీనివాసరెడ్డి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది మహబూబ్, యర్రంశెట్టి అనిల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీసీత

యానాదుల రాజకీయ భేరి పోస్టర్ల ఆవిష్కరణ

వెల్లటూరు(భట్టిప్రోలు): గుంటూరులోని కాసు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో సెప్టెంబర్ 9న లక్షలాది మంది యానాదులతో నిర్వహిస్తున్న రాజకీయ భేరిని విజయవంతం చేయాలని యానాదుల పొలిటికల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ కేసీ పెంచలయ్య కోరారు. వెల్లటూరు ఎస్టీ కాలనీలో గ్రామ సర్పంచ్ చౌటూరి లక్ష్మి ఆధ్వర్యంలో యానాదుల పొలిటికల్ ఫోరం నేతలు ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర కన్వీనర్ పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల జనాభా కలిగిన యానాదులకు ఎమ్మెల్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్సీ, ప్రత్యేక కార్పొరేషన్ ఇస్తామని ఏ పార్టీ మేనిఫెస్టో పెడుతుందో వారికి మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ విషయాల పై గుంటూరులో జరిగే సభలో తమ రాజకీయ నిర్ణయం ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ ఫోరం రాష్ట్ర నాయకులు యండేటి వెంకట సుబ్బయ్య, పుత్తూరు శ్రీనివాసరావు, తలపల చెంచు మల్లికార్జున, రావూరి రాజు, చౌటూరి రవీంద్ర, అల్లూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పొలిటికల్ ఫోరం నాయకులు

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచాలి

ఎంపీపీ రత్న ప్రసాద్

చెరుకుపల్లి: వర్షాల నేపథ్యంలో ప్రతి గ్రామంలో ఎప్పటికప్పుడు నీటి నిల్వలు లేకుండా చేసి, పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన శనివారం మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు, గ్రామాల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనిలో అధికారులు ఆయా గ్రామంలోని ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని స్పష్టం చేశారు. అనంతరం వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్‌లు ,ఎంపీటీసీలు ఫిర్యాదుల మేరకు ఇంకా గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పైనం రంగారెడ్డి, కొత్తపల్లి సుమలత, కో-ఆప్షన్ సభ్యుడు ఎస్కే ఫరూక్, తహసీల్దారు కె.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బి. శ్రీనివాసరావు, మండల పరిధిలోని సర్పంచ్‌లు ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రత్నప్రసాద్

గ్రామాల్లో సోలార్ వీధి దీపాలు



కారుమూరు సోలార్ ల్యాంప్‌ను ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ప్రతినిధులు

రేపల్లె: చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో శనివారం సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలోని బొబ్బర్లంక, రావి అనంతవరం, పెనుమూడి, బోడాయపాలెం, పిరాట్లంక, పోటుమెరక, కారుమూరు, విశ్వేశ్వరం గ్రామాలలో పలుచోట్ల ఆయా గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో సోలార్ వీధి దీపాలు అమర్చామన్నారు. తమ ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతం చేయటం జరుగుతుందన్నారు.

ఆర్బీకేల్లో అందుబాటులో ఎరువులు

–మార్టూరు ఏడీఏ కేవీ శ్రీనివాసరావు



నగరం: రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని మార్టూరు ఏడీఏ కేవీ శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లోని ఎరువుల నిల్వలను శనివారం మార్టూరు, పర్చూరు ఏడీఏలు శ్రీనివాసరావు, మోహనరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా, కాంప్లెక్స్, డీఏపీ ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు సాగు చేసిన పంటలను ఈ-క్రాప్ చేయించుకోవాలన్నారు. దీని వల్ల పంట నష్టం వాటిల్లినప్పుడు నష్ట పరిహారం , ఇన్సూరెన్స్, పంట అమ్ముకోవడానికి, సున్నా వడ్డీ, పంట రుణాలకు ఉపయోగపడుతుందన్నారు. పీఎం కిసాన్ యోజన పథకానికి సంబంధించి రైతులు ఈకేవైసీ చేయించాలన్నారు. కార్యక్రమంలో ఏవో రమేష్‌బాబు, రేపల్లె డివిజన్ హబ్ మేనేజర్ వి.బుష్, ఏఈవో నాగశ్రీనివాసరావు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్‌కు ఇద్దరు విద్యార్థినుల ఎంపిక

తెనాలిఅర్బన్: జాతీయ స్థాయి షూటింగ్ బాల్ జట్టుకు గంగానమ్మపేటలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థినులు జి.యశస్విని, డి.సంధ్యలు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ బి.రాధా తెలిపారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో ఈ నెల 12,13 తేదీల్లో ఈ ఎంపికను నిర్వహించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినులను శనివారం పాఠశాల ఆవరణలో అభినందించారు. కార్యక్రమంలో ఏజీఎం అంజయ్య, ఆర్ఐ అప్పాజీ, ఏఓ గోపి, వ్యాయామ ఉపాధ్యాయులు గోపీకృష్ణ పాల్గొన్నారు.